05000026

# TELUGU

***Maximum Marks: 80***
***Time Allotted: Three Hours***
***Reading Time: Additional Fifteen minutes***

**Instructions to Candidates**

1. You are allowed an **additional fifteen minutes** for **only** reading the question paper.
2. You must **NOT** start writing during reading time.
3. This question paper has **11 printed pages and one blank page.**
4. It is divided into **two sections: Section A and Section B**.
5. It has **fifteen questions** in all.
6. **Section A** has **three questions.** All questions are compulsory.
7. While attempting **Multiple Choice Questions** in Section A, you are required to **write only ONE option as the answer.**
8. **Section B** has **twelve questions**. You are required to attempt **any four** questions in this section on **any three** out of the four prescribed textbooks.
9. The intended marks for questions are given in brackets [ ].

**Instruction to Supervising Examiner**

1. Kindly read **aloud** the Instructions given above to all the candidates present in the examination hall.


© *Copyright reserved.*

## SECTION A
## LANGUAGE - 40 MARKS

**Question 1** **[15]**

**Write a composition in approximately 400 words in Telugu on any *one* of the topics given below.**

**ఈ క్రింది వానిలో ఏదేని ఒక అంశముపై సుమారు 400 మాటలలో వ్యాస రచన చేయుము.**

(i) వేసవి సెలవులలో నీవు నీ స్నేహితులతోపాటు ఒక వృద్ధ ఆశ్రమంలో, వృద్ధులను అలరించడానికి వెళ్ళావు. నీ అనుభవాలు, వారితో నీవు గడపిన క్షణాలు, నీపై దాని ప్రభావం వివరించుము.

(ii) "నేటి యువతీ యువకులు మేధావులుగా తీర్చబడుతున్నారే గాని మంచి వ్యక్తులుగా మాత్రంకాదు." ఈ వాక్యాన్ని సమర్థిస్తూనో లేదా వ్యతిరేకిస్తూనో మీ అభిప్రాయములు వ్యాసరూపంలో తెలియజేయండి.

(iii) మాతృ దేశ రక్షణకై నీవు విద్యాభ్యాసానంతరము సైన్యంలో చేరి దేశానికి ఎటువంటి సేవ చేయగలవో వివరింపుము.

(iv) "దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు" ఈ వాక్యమును ఒక ఘటన ద్వారా, లేదా కథ ద్వారా వివరింపుము.

(v) వాతావరణ కాలుష్యము కట్టడి చేయడానికి సంప్రదాయేతర ఇంధన వనరులు - సౌర శక్తి, బయోగ్యాస్, పవన విద్యుత్ వినియోగం నేటి సమాజానికి అత్యవసరం. ఈ అంశాన్ని విశదీకరించి వ్యాసరూపంలో వ్రాయుము.

(vi) క్రింద ఇవ్వబడిన విషయములలో ఏదేని ఒక దానిని ఎన్నుకొని మౌలికాంశాలతో కూడిన వివరములు వ్రాయి:

(a) సైబర్ నేరాలు

(b) నాకిష్టమైన పుస్తకం

**Question 2**

**Read the passage given below carefully and answer the questions that follow, using your own words in Telugu.**

**ఈ క్రింది వచనమును జాగ్రత్తగా చదివి దానిని అనుసరించి ఇచ్చిన ప్రశ్నలకు నీ సొంత మాటలతో సమాధానము వ్రాయుము**

కృష్ణా పత్రిక పేరు వినగానే మనకు ముట్నూరు కృష్ణారావు గుర్తుకు వస్తాడు. కృష్ణారావు తండ్రి పేరు నాగభూషణం. మొదటి భార్య చనిపోతే, రెండవ భార్యను స్వీకరించాడు. ఆమె తన పదమూడవ ఏట అంటే 1879లో మగశిశువునకు జన్మనిచ్చి మరణించింది. ఆ మొగ బిడ్డ పేరే కృష్ణారావు. తరచుగా కృష్ణారావు మిత్రులతో అంటూ ఉండే వాడట 'నేను మాతృహంతకుణ్ణి' అని. ఆరు సంవత్సరాలు నిండకుండా తండ్రిని కూడా కోల్పోయాడు కృష్ణారావు. పినతండ్రి రామస్వామి కృష్ణారావు సంరక్షకుడిగా నిలబడ్డాడు. ఆయన ముత్తవ్వ తల్లి కొండూరి సుబ్బమ్మ కృష్ణారావు ను మురిపెంగా పెంచింది.

కృష్ణారావు బందరు హిందూ ఉన్నత పాఠశాలలో, ఆ పిదప నోబుల్ కళాశాలలో విద్యాభ్యాసం చేసాడు. క్రమ శిక్షణకు మారుపేరైన కృష్ణమాచార్యులు శిష్యరికంలో విద్యను నేర్చుకొన్నాడు. నోబెల్ కళాశాలలో కృష్ణారావు గురువు రఘుపతి వెంకటరత్నం నాయుడు. కృష్ణారావు జీవితంలో అదొక మరువలేని మరపురాని ఘట్టంగా భాసించింది. సంస్కరణాభిలాష, పాండిత్య ప్రకర్ష, నిరాఘాట వాగ్ధాటి, వ్యాసరచనా పటిమ కృష్ణారావు లో ఇనుమడించాయి. ఆ కళాశాలలో భోగరాజు పట్టాభి సీతారామయ్య సహాధ్యాయి. కాలాన్ని వృథా పుచ్చేవాడు కాదు కృష్ణారావు. ఆ పిమ్మట చెన్నైలోని క్రైస్తవ కళాశాలలో బి.ఏ చేరాడు. స్నాతక పరీక్షలో ఉత్తీర్ణుడైన పిదప ఇంగ్లాండు వెళ్లి బారిష్టర్ కావాలనే సంకల్పం ప్రగాఢంగా ఉండేది. కానీ ఎన్నిసార్లు పరీక్ష వ్రాసినా బి.ఏ.పట్టా చేతికి రాలేదు. చివరకు బందరు తిరిగి వచ్చి కృష్ణాపత్రికకు సహాయ సంపాదకుడుగా వ్యవహరించసాగాడు.

బందరులో పట్టాభి సీతారామయ్య, కోపల్లె హనుమంతరావుతో కలిసి జాతీయోద్యమాన్ని నడిపాడు. కృష్ణా పత్రిక ద్వారా ప్రజలను కార్యోన్ముఖులుగా తీర్చిదిద్దటంలో కృష్ణారావు పాత్ర విశిష్టమైనది. దళితుల ఉద్ధరణకోసం అక్షర జ్ఞానం ప్రధానమని భావించి ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించాడు కృష్ణారావు. 1892లో బందరులో కృష్ణజిల్లా సంఘం అనే పేరుతో ఒక సంస్థ ఏర్పాటైంది. ప్రజలలో రాజకీయ చైతన్యం కలిగించడానికి, స్వదేశీ పరిశ్రమలను కాపాడడానికి, సంఘ సంస్కరణలు అమలు చేయడానికి ఈ సంస్థ

ఏర్పాటు అయింది, దీని ప్రచార సాధనంగా 1902లో 'కృష్ణా పత్రిక' ప్రారంభించబడింది. సంపాదకీయాలను తీవ్ర పదజాలంతో తెల్లవారిని ఉతికి ఎండగట్టే వాడు కృష్ణారావు. జాతీయ భావాలను విస్తరింప చేస్తున్నాడని కృష్ణారావుకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధింపబడ్డది.

అనవసరపు ప్రసంగాలు, ఇచ్చకపు మాటలు కృష్ణారావుకు నచ్చవు. నడవడికలో నిరాడంబరత కనిపించేది. అతి సామాన్యమైన వ్యక్తిగా కనబడేవాడు. కృష్ణారావుకు మృత్యువును గురించి మాట్లాడటం సరదా. 'మృత్యువు సుందరమైనది, శాంతమైనది, ఆశ్చర్యకరమైనది' అనేవాడు. కృష్ణారావు జీవితం ఒక ప్రహేళిక. దానికి జవాబు మృత్యువు. కృష్ణారావు ఒక గొప్ప వక్త. చెప్పదలచుకొన్నది సూటిగా, వాడిగా, వ్యంగ్యంగా చెప్పేవాడు. కృష్ణారావు తెలుగు రచన అనితర సాధ్యము. తెలుగు నుడికారంతో సామెతలతో రసార్ద్రంగా వ్రాసేవాడు. కృష్ణారావుకు చిన్ననాటినుండే దేవునిపై అచంచల విశ్వాసం ఉంది. చివరి దినాల్లో 1945లో జలోదరం వ్యాధితో చెన్నైలోని చికిత్సాలయంలో చేరాడు. వ్యాధి తగ్గలేదు. దేవుని స్మరిస్తూ ప్రాణాలు వదిలాడు. దేశభక్తి, పనిపట్ల దీక్ష, స్వార్థ రాహిత్యం, సత్యాన్వేషణ, నిరాడంబరత, తోటివారి పట్ల స్నేహానురాగాల ప్రకటన, కృష్ణారావుకు జీవితం నుండి మనం నేర్చుకొనవలసిన విషయాలు.

(i) కృషారావు గారి విద్యాభ్యాస సమయంలో ఆయన మరచిపోలేని విషయాలేవి? తోటి విద్యార్థులు ఎవరెవరుండేవారు? కళాశాలలో అతని గురువెవరు? [3]

(ii) కృషారావు సంఘోద్ధారకుడు – నిరూపింపుము. [3]

(iii) కృషారావు దృష్టిలో మృత్యువు అంటే ఏమిటి? [3]

(iv) (a) కృష్ణారావుకు జైలు శిక్ష కారణమేది? [1]

(1) జాతీయభావాలను విస్తరింప చేస్తున్నాడని

(2) హింస ఉసికొల్పుతున్నాడని

(3) కృష్ణా పత్రిక స్థాపించినందుకు

(4) దొంగతనము చేసినందుకు

(b) ఏ పత్రికకు సహాయ సంపాదకుడిగా కృష్ణారావు పని చేసాడు? [1]

(1) ఆంగ్ల దిన పత్రిక

(2) స్వరాజ్య పత్రిక

(3) కృష్ణా పత్రిక

(4) కృషి పత్రిక

(c) మాతృహంతకుడిని అని అనడానికి కారణము. [1]

(1) ఆరు సంత్సరాలు నిండకుండా తండ్రిని కోల్పోవడం

(2) తల్లిని చంపడం

(3) మిత్రులతో కలిసి తల్లి తండ్రిని చంపడం

(4) తను పుట్టగానే తల్లి చనిపోవడం

(v) (a) చాలాసార్లు ప్రయత్నించినా కృషారావుకు దొరకని విద్యార్హత. [1]

(1) బి కామ్ పట్టా

(2) ఎల్ ఎల్ బి పట్టా.

(3) బి. ఏ పట్టా

(4) పైవేవియు కావు

(b) రచనలో కృష్ణారావు ఏది ఎక్కువగా నచ్చని విషయాలు. [1]

(1) తక్కువగా మాట్లాడటం

(2) అనవసరపు ప్రసంగాలు, ఇచ్చకపు మాటలు

(3) శాంతంగా మాట్లాడటం

(4) నిందిస్తూ మాట్లాడటం

(c) కృష్ణారావు గొప్ప వక్తగా పేరు తెచ్చుకోవడానికి కారణం. [1]

(1) తిడుతూ మాట్లాడటం వల్ల

(2) అసందర్భంగా మాట్లాడటం వల్ల

(3) సూటిగా, వాడిగా, వ్యంగంగా మాట్లాడటం వల్ల

(4) కోప స్వభావంతో మాట్లాడటం వల్ల

## Question 3

**(A) Correct the following sentences and rewrite as per the instructions given.**
**క్రింద ఇవ్వబడిన వాక్యాలను నిర్దేశించిన విధంగా వ్రాయండి.**

(i) క్రింది గద్యములో తప్పులను సరిచేసి వ్రాయుము. [1]

భరతుడు స్తాపించిన దేశం భారత దేశం.

(a) స్థాపించిన

(b) సాపించిన

(c) శాపించిన

(d) స్టాపించిన

(ii) క్రింది ఖాళీలను సరియైన శబ్దముతో పూరించండి. [1]

మనం చేసిన మంచి పనులు మాత్రమే మనకు ____________ ఇస్తాయి.

(a) ఫలితాన్ని

(b) పలితాన్ని

(c) ఫలితన్ని

(d) పలితన్ని

(iii) క్రింద ఇవ్వబడిన వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించి వ్రాయుము. [1]

(a) నేను రోజూ ఉదయాన్నే వార్తా పత్రికను చదువుతాను.

(b) నేను రోజూ వుదయాన్నే వార్తా పతిరికను చదువుతాను.

(c) నేను రోజూ వుదయాన్నే వార్తా పత్రికను చదువుతాను.

(d) నేను రోజు ఉదయాన్నే వార్తా పతిరికను చదువుతాను.

(iv) క్రింద ఇవ్వబడిన వాటిలోతప్పుగా ఇవ్వబడిన వాక్యాన్ని గుర్తించి వ్రాయుము. [1]

(a) అరటి పండు వలచి

(b) కంకణం కట్టుకొని

(c) కళ్ళు నూరు

(d) ఇల్లు గుల్ల చేయు

(v) క్రింద ఇవ్వబడిన వాక్యాలలో గీత గీయబడిన శబ్దానికి బదులుగా సరైన శబ్దము ఎంచుకో. [1]

మోహన్ లాటరీలో వచ్చిన డబ్బును చూచుకొని చేతులు నెత్తికెక్కాయి.

(a) నోరు

(b) కాళ్ళు

(c) కళ్ళు

(d) చెవులు

(B) **Use the idioms in the sentences as per the instructions given.**

నిర్దేశించిన విధంగా క్రింద ఇవ్వబడిన జాతీయాలను వాక్యములలో ప్రయోగించండి.

(i) క్రింద ఇవ్వబడిన జాతీయాన్ని ఉపయోగించి సొంత వాక్యము వ్రాయండి. [1]

కొండ పిండి కొట్టు.

(ii) క్రింద ఇవ్వబడిన జాతీయాన్ని ఉపయోగించి సొంత వాక్యము వ్రాయండి. [1]

నేతి బీరకాయ.

(iii) క్రింద ఇవ్వబడిన వాక్యంలో ఖాళీలను పూర్తి చేయడానికి సరిపోయే జాతీయాన్ని ఎన్నుకోండి. [1]

గజనీ మహమ్మదు ఎప్పుడూ భారత దేశముపై ____________ ఉండేవాడు.

(a) అసూయ పడుతూనే

(b) మెచ్చుకుంటూనే

(c) అరుస్తూనే

(d) కోయాడుతూనే

(iv) క్రింద ఇవ్వబడిన వాక్యానికి సరిపోయే ఒక జాతీయాన్ని ఎన్నుకోండి. [1]

కొంతమంది చెడు అలవాట్ల వలన ____________.

(a) ఇల్లు మాయం చేస్తారు

(b) ఇల్లు గుల్ల చేస్తారు

(c) ఇల్లు కూల గొడతారు

(d) ఇల్లు పొందు పరుస్తారు

(v) క్రింద ఇవ్వబడిన జాతీయానికి సరైన అర్థాన్ని గుర్తించండి. [1]

అందె వేసిన చేయి అంటే _______________.

(a) గాజులు వేసికొనిన చేయి

(b) నేర్పరి

(c) నాట్యం చేసే చేయి

(d) గొప్ప చేయి

## SECTION B
## LITERATURE - 40 MARKS

*Answer **four** questions from this section on **any three** out of the four prescribed textbooks.*

నీవు చదివిన ఏదేని మూడు పుస్తకాలలో, కనీసము ఒక్కొక్క పుస్తమును నుండి ఒక్కో ప్రశ్నను తప్పని సరిగా గ్రహించి మొత్తము నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము

### గద్య మందారం (GADYA MANDARAM)

**Question 4**

ఈ క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

"ఆంధ్ర సాహిత్యములో యాత్రా చరిత్రలు అనగానే ఏనుగుల వీరాసామయ్య 1838లో రచించిన కాశీయాత్ర చరిత్ర అందరి మనసులో మెలుగుతుంది."

(i) పాఠ్య రచయిత వ్రాసిన రెండు జీవిత చరిత్రలు ఎవరివి? [1]

(ii) శాస్త్రవేత్తకు, భావుకుడు అయిన కవికి గల తేడాలు ఏవేవి? [2]

(iii) మహాభారతంలో, మనుచరిత్రలో చెప్పబడ్డ తీర్థ యాత్రకు సంబంధించిన ఉదాహరణాలేవి? [2]

(iv) వీర సమ్మయ్య యాత్రా విషయాలలో, వారు చెప్పిన సాధక బాధకాలు ఏవి? [5]

**Question 5** [10]

గిడుగు సాంఘీక సంప్రదాయాలను, అంధ విశ్వాసాలను ఏ విధంగా వ్యతిరేకించారో ఒక్క ఉదాహరణతో నిరూపించుము.

**Question 6** [10]

గులాబీ అత్తరు రచయిత ఎవరు? రచయిత ఎవరి రచనలతో ప్రభావితుడయ్యాడు? కథా సందర్భము వ్రాయుము. అత్తరు సీసా చివరికి ఏమయిందో వ్రాయి?

## పద్య మందారం (PADYA MANDARAM)

**Question 7**

ఈ క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

'పిలువని కూటికిన్ వెతలుబెట్టు ధరావరు డేలు వీటికిన్
జలములులేని యేటికిని సారెకు బందువుగుండు చోటికిన్
పలువల తోడి పోటికి నపాత్రులసాటి బోవరాదయా
బలవరీ దరీకుహర భాస్వరి యదరీ దరీ హరీ'

(i) చాటువు అన్న పదానికి అర్థమేమి? [1]

(ii) ఏ కాలం నుండి చాటువులు ఉన్నాయని చెప్పవచ్చును? [2]

(iii) పై పద్య తాత్పర్యము వ్రాయుము. [2]

(iv) సూరన తన పద్యముల గురించి ఏమని చెప్పాడు? కోకిలతో కవి ఏమంటున్నాడు? [5]

**Question 8** [10]

ఇందీవరాక్షుని శాప వృత్తాంతమును సవివరముగా వ్రాయి.

**Question 9** [10]

పుత్రుని వలన కలుగు పుణ్యలోక ప్రాప్తి, గురించి శకుంతల తన భర్తకు ఏమని నివేదించినది?

## వారసత్వం (VARASATVAM)

**Question 10**

ఈ క్రింది వాక్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

" చూడు శాస్త్రి, ఈ షాపు నీ పేరుసే పెడదాం, నీ రెండు వేలు నీ పెట్టుబడి. అది పెట్టి నా ద్వారా నువ్వు ఖద్దరు తెప్పించు. అమ్మ కమీషన్ నా వంతు లాభాలు నీ వంతు. శాస్త్రి సరేనన్నాడు. లాభ కాంక్షతో కాదు."

(i) పై మాటలు ఎవరు ఎవరితో, ఏ సందర్భములో అన్నారు? [1]

(ii) శాస్త్రి బాల్యము ఎటువంటిది? [2]

(iii) రామదాసు చేసిన వ్యాపారాలు ఏవేవో క్లుప్తముగా వ్రాయుము? [2]

(iv) శాస్త్రి తన జీవితాన్ని ఎట్లు మార్చుకున్నాడో తెలియ జేయి? [5]

**Question 11** [10]

వారసత్వ నవలలో దుర్గాంబ పాత్రను విశ్లేషించుము.

**Question 12** [10]

భాను సుదర్శనం ఇంటికి చేరినటువంటి పరిస్థితులను వివరించు.

## ధర్మ విజయము (DHARMA VIJAYAM)

**Question 13**

ఈ క్రింది వాక్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

"ఓయి దుశ్శాసనా! నీ తండ్రి విదురుని మాటల నాదరించి వాడయినచో తొలుతనే యాదరించి యుండును."

(i) విదురుడు తిరిగి హస్తినకు వచ్చుటకు కారణమేది? [1]

(ii) దృతరాష్ట్రుడు విదురుడిని వనవాసం చేస్తున్న పాండవులకడకు పంపివేయుటకు కారణమేది? [2]

(iii) శకుని దుర్యోధనునితో విచారమెందుకని అడిగినప్పుడు, సుయోధనుడు ఏమని ప్రత్యుత్తరమిచ్చెను? [2]

(iv) విదురుడు వచ్చే పోయే వారికి ఏమని చెప్పుచున్నాడు? సుయోధనుడు దేనికి భయపడుచున్నాడు? దృతరాష్ట్రుడు నటన ఏ విధంగా ఉన్నది? [5]

**Question 14** [10]

ద్వైత వనములో ద్రౌపది భానుమతి మధ్య సంభాషణ ఉదంతం వివరింపుము.

**Question 15** [10]

ధర్మ విజయము నాటకము నందు రాక్షస పాత్రయే ప్రధాన పాత్రగా కనిపించును – చర్చించుము.